


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పోలీసు కమిషనరేట్‌లో 7 నుంచి 14 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమలు : సీపీ శ్వేత

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**
సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 7 నుంచి 14 వరకు ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ శ్వేత తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట, బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉంటాయన్నారు. డిజె సౌండ్ నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే చట్ట పరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా



అక్రమ నిర్మాణాలకై రాళ్లు తొలగిస్తున్న వ్యక్తులను ప్రశ్నిస్తున్న ఆర్ఐ జయ ప్రకాష్ నారయణ్

**పటాన్‌చెరు, నవంబర్ 6, ప్రభాతవార్త:**
జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 181లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణా దారులపై ఉక్కు పాదం మోపారు. ఖాజిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 181లో ప్రభుత్వ స్థలాన్ని అక్రమించేందుకు ప్రయత్నం చేసిన ఖాజిపల్లి గ్రామస్థుడు జీతయ్యపై క్రిమినల్ చర్యలు తీసుకొవాలని రెవెన్యూ అధికారి జయప్రకాష్ నారాయణ బోల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఉపయోగించిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఇదే విధంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన జీతయ్యను అధికారులు మందలించి విడిచిపెట్టారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఆమాయకులకు స్థలాన్ని అమ్మేందుకు ప్రయత్నించడంతో అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతు బోల్లారం పోలీసులకు ఆశ్రయించినట్లు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ విలేఖరులకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

## అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా చూడండి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 6, ప్రభాతవార్త:**
వరి ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యంను సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ మాధురితో కలిసి వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి సహకార, పౌరసరఫరాల శాఖల అధికారులు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులతో ధాన్యం కొనుగోళ్లప వీడియో కాన్ఫరెన్స్ ద్వార కలెక్టర్ శరత్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎక్కువ సంఖ్యలో టార్పలిన్స్ ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులు నష్టపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదుల రావద్దని పేర్కొన్నారు.

**-తప్పిదం జరిగితే చర్యలు తప్పవు...**

కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు రోజు వారిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి చెల్లింపులు నిర్ణీత సమయంలోగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 198 వరి కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 26423 మంది రైతుల నుంచి 144393 మెట్రిక్ టన్ను ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. 19532 మంది రైతులకు 236.76 కోట్ల రూపాయలను చెల్లించినట్లు గుర్తు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, వ్యవాసాయ శాఖ జిల్లా అధికారి నర్సింహారావు, డిసిలో ప్రసాద్, డిఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, ఏపిఎంలు, డిపిఎంలు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు..

**మెదక్ అర్బన్, డిసెంబర్6 ప్రభాతవార్త:**
మెదక్ కలెక్టరేట్‌లో బుధవారం ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో పద్మశ్రీ, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి కృషి చేశారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనుస్, బలరాం, ఐడీవోసీ సిబ్బంది పాల్గొన్నారు.

## డెబ్బైఐదేళ్ళ కల నెరవేరేనా ..హుస్నాబాద్ దశ దిశ మారనుందా !

**హుస్నాబాద్, డిసెంబరు6, ప్రభాతవార్త**
నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నుస్తులాపూర్ నియోజకవర్గం నిన్న ఇందుర్తి నేడు హుస్నాబాద్ నియోజకవర్గంగా పునరుద్దంపబడినా ఇంతవరకు అంటే డెబ్బైఅయిదేళ్ళలో ఏనాడు హుస్నాబాద్ ప్రాంతం నుండి మంత్రి వర్గంలో చోటు లభించక అభివృద్ధికి నోచుకోక వెనకబడిపోతూనే ఉంది. అయితే ఈ మారు సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన హుస్నాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా విజయం సాధించిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు మంత్రివర్గంలో కేబినెట్‌హోదా దక్కుతుందని ప్రకటనలు వెలువడుతున్న నేపథ్యంలో ఇక హుస్నాబాద్ నియోజకవర్గ దశ దిశ మారబోతుందని ప్రజలనుండి ఆనందంగా వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. ఈ మారు మొట్టమొదటిసారిగా హుస్నాబాద్‌కు ఈ మంత్రిపదవి దక్కుతుందన్న సంతోషంతో ఆనందడోలికల్లో ప్రజలు ఊరేగుతున్నారు. ఇంతవరకు ఇలాంటి అవకాశం హుస్నాబాద్ ప్రాంతానికి దక్కిన దాఖలాలు లేవనే చెప్పాలి. అందునా విద్యావంతుడు, తెలంగాణ పోరాటంలో తన పాత్ర సైతం ఉండి ఇపుడు శాసనసభ్యునిగా విజయం సాధించి మంత్రివర్గలంలో చోటు దక్కించుకోవడం ఆహ్వానించిందే అయినా అందులో ప్రధానంగా విద్యావంతుడైన పొన్నం ప్రభాకర్ గౌడ్ మొదటినుండి కాంగ్రెస్‌పార్టీలో చురుకుగా పనిచేసారు. 1992 నుండి1998వరకు ఎన్‌ఎస్‌యుఐలో విద్యార్థిసంఘంలో పని చేస్తూనే యంఏ పొలిటికల్‌సైన్స్‌తో పాటు యంఏ ఎల్‌ఎల్‌బి చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. వ్యవసాయ నేపథ్యం కల కుటుంబం నుండి వచ్చారు.

ఈ నేపథ్యంలో తెలంగాణలో ప్రసుత్తం కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ప్రభాకర్‌గౌడ్ శాసనసభ్యులుగా విజయం సాధించడంతో ఈ అవకాశం దక్కుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎట్టకేలకు హుస్నాబాద్ ప్రాంతానికి మంత్రిపదవి వరించనుండటంతో డెభైఅయిదేళ్ళ కల నెరవేరుతుందని దానితో హుస్నాబాద్ దశ దిశ మారుతుందని పలువురు ఆశిస్తూ వ్యాఖ్యానిస్తున్నారు. ఇక అభివృద్ధి పథంవైపు హుస్నాబాద్ అడుగులు పడతాయని భావిస్తున్నారు.

## 11,12న జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఈనెల 11, 12వ తేదీలలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వాహణ అధికారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ 2వ స్థాయి సంఘం(గ్రామీణ అభివృద్ధి) సమావేశం ఈనెల 11న మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఉపాధి కల్పన, యువజన సంక్షేమం, క్రీడలు, జిల్లా విద్యాశాఖ, పరిశ్రమలశాఖ, చేనేత, జౌళి, గనులు, భూగర్భ ఖనిజాలు, ఖాదీ బోర్డు, అర్టీసి, కాలుష్యం తదితర శాఖలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే ఉదయం 10.30కి 3వ స్థాయి సమావేశంలో వ్యవసాయం, పశుపోషణ, అటవీశాఖ, మత్స్య శాఖ, మార్కెటింగ్, ఉద్యానవనశాఖ తదితర శాఖలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు 4వ స్థాయి సంఘం సమావేశంలో విద్య, వైద్యం, వయోజన విద్య, గ్రంథాలయం, వైద్య అరోగ్యం, వైద్య విధాన పరిషత్‌పై చర్చించడం జరుగుతుందన్నారు. ఈనెల 12న 1వ స్థాయి సంఘం( ప్రణాళిక, అర్థిక) మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిదశాఖల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జిల్లా పరిషత్ అదాయ, వ్యయములపై సమీక్షించడం జరుగుతుందన్నారు. అలాగే మిషన్ భగీరథ తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. 12న ఉదయం 10.30కి 5వ స్థాయి సంఘం సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమం, సఖి కేంద్రంలపై చర్చించనున్నట్లు తెలిపారు. 12న మధ్యాహ్నం 12 గంటలకు 6వ స్థాయి సంఘం సమావేశంలో షెడ్యూల్ తెగల సంక్షేమం, షెడ్యూలు కులలాల అభివృద్ధి, వెనకబడిన తరగతుల సంక్షేమం, కార్మికశాఖలపై చర్చించనున్నట్లు వివరించారు. 12న మధ్యాహ్నం 2 గంటలకు 7వ స్థాయి సంఘం సమావేశంలో రహదారులు, భవనములశాఖ, మిషన్ భగీరథ, విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్, రవాణాశాఖలపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలకు సంబంధితశాఖ అధికారులతో పాటు సభ్యులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:**
మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును బుధవారం నాడు భాగ్యనగరంలో కలిశారు. మెదక్ నుండి తనయుడు రోహిత్ రావు గెలవడంతో హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్ధన్, ముత్తిగల రామచందర్, కాడిగళ్ల మల్లేశం, రమేష్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఇక నుంచి కళ్యాణ లక్ష్మీ పథకంలో రూ. లక్ష నగదుతో పాటు తులం బంగారం

### -ఎంపిపి లతానరేందర్‌రెడ్డి



కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందిస్తున్న ఎంపిపి లతానరేందర్‌రెడ్డి

**తొగుట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం అడబిడ్డల పెళ్లికి లక్ష రూపాయాలతో పాటు తులం బంగారం అందిస్తుందని ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి అన్నారు. తొగుట మండల కేంద్రంలో బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారుకలు చెక్కులను అందించారు. అనంతరం అమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అయా కార్యక్రమాలలో సర్పంచ్ కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యెన్నం భూపాల్‌రెడ్డి, బూస నిరంజన్‌రెడ్డి, రేపాక తిరుపతి, లింగాల కృష్ణ, రమేష్, జీడిపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**వెల్దుర్తి, డిసెంబర్6 ప్రభాతవార్త:**
అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మాసాయిపేటలో గల విష్ణు సిమెంట్ పైపుల పరిశ్రమలో బుధవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా.. మండల కేంద్రమైన మాసాయిపేట గ్రామంలో గల విష్ణు సిమెంట్ పైపుల పరిశ్రమలో మహారాష్ట్రకు చెందిన మారుతి (24) అనుమానాస్పద స్థితిలో పరిశ్రమలోని బాత్‌రూంలో మృతి చెందాడు. కాగా ఇదే పరిశ్రమలో మృతుని తల్లి నిర్మల, సోదరుడు రాహుల్‌లు పనిచేస్తున్నారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## కాంగ్రెస్ గెలుపు ఆర్టీసి కార్మికుల జీవితాల్లో వెలుగు

### -రాష్ట్ర టిజెఎంయు రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూరి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆర్టీసి కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండబోతున్నాయని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టిజెఎంయు) రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి పేర్కొన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయ జీతం కూడా పెరగకపోవడంతో ఆర్టీసి కార్మికుల ఆకలి చావులకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కారకుడయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో 55 రోజులు సమ్మెలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయకుండా 40మంది కార్మికుల చావుకు కారకులయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసి కార్మికులకు రావాల్సిన 2 ప్రధానమైన పెండింగ్ ఆర్ఆర్‌సిలను, 50 శాతం బకాయి బాండ్ డబ్బులను అమలు ఇవ్వకుండా కొత్త బస్సులను కూడా కొనకుండా సంస్థను విస్తరించకుండా కేసిఆర్ ప్రభుత్వ యంత్రాంగం భ్రష్టు పట్టించి నియంతలా వ్యవహరించాలని దుయ్యబట్టారు. ఆర్టీసిని కేసిఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి హయాంలో ఆర్టీసికి మంచి రోజులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## బోరంచ నల్లపోచమ్మకు మంగళ హారతి పూజలు

**మనూర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**
మండలంలోని బోరంగ గ్రామంలో కొలువుండి నిత్యపూజలందుకుంటున్న నల్లపోచమ్మ తల్లి ఆలయంలో బుధ వారం అమ్మవారికి విశేషంగా అలంకరించి విశేష పూజలు చేశారు. కార్తీక మాసం కృష్ణపక్షం నవమి సౌమ్యవాసరే సందర్భంగా ఆలయంలో అమ్మ వారికి ఆలయ ఆచార సాంప్రదాయ పద్ధతిలో మూలవిరాట్ మూర్తికి అలయ అర్చకులు నాగేష్ స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు (కుంకుమార్చన, ఒడి బియ్యం సమర్పించి మంగళ హారతి నిరాజనం) నిర్వహించారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పొన్నం ప్రభాకర్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి

### -కాంగ్రెస్ సీనియర్ మాలోతు శ్రీనివాస్

**అక్కన్నపేట, డిసెంబరు 6, ప్రభాతవార్త :** హుస్నాబాద్ కాంగ్రెస్ శాసన సభ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యేగా భారీ మెజారితో గెలిసిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ఉప ముఖ్యమంత్రి పధవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చాపగానితండా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మాలోతు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ విద్యార్థి నాయకునిగా రాష్ట్ర అధ్యక్షునిగా కరీంనగర్ ఎంపిగా అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. పార్టీ అధికారంలో లేని సమయంలోనూ పార్టీలు మారకుండా అదే పార్టీలో కొనసాగి ప్రస్తుతం హుస్నాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికైన రెండుసార్లు అధికార పార్టీని ఓడించి అత్యధిక మెజారిటితో గెలిచిన ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## రంజోల్‌లో వ్యక్తి దారుణ హత్య

**జహీరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్ గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం రాత్రికి చోటు చేసుకుంది. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు కథనం ప్రకారం... గ్రామానికి చెందిన అల్కారి ఎరుకల జర్నప్పని గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో రాత్రి హత్య చేసినట్లు తెలిపారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. జర్నప్పను హత్య చేసిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్‌రావు వివరించారు. హత్య చేసిన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



చిన్నకోడూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకుంటున్న హుస్నాబాద్ కాంగ్రెస్

**సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు/మిరుదొడ్డి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లాలోని వివిధ గ్రామాల్లో, పట్టణాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఆయన సేవలను కొనియాడారు.

**చిన్నకోడూరులో :** ప్రపంచం అబ్బురపడిన రాజ్యాంగాన్ని అందించి నవ భారత నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతి అని బిఆర్ఎస్ నేత కామిని శ్రీనివాస్, సర్పంచ్ కామిని ఉమేష్‌చంద్ర అన్నారు. బి.ఆర్. అ ంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిన్నకోడూరులోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జీవోను పొందుపరిచిన అంబేద్కర్ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు గుడు మల్ల రాజలింగం, వార్డుసభ్యులు ఇట్టబోయిన శేఖర్, కొలను రఘు, ముత్యం, బిఆర్ఎస్ యూత్ విభాగం నాయ కులు మన్నె అనంద్, అనిల్, శివరామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎల్లయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూంపల్లి గ్రామంలో ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి తెలం గాణ ఇన్‌చార్జి భూంపల్లి భీమ్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండల పరిధిలోని అందె గ్రామంలో అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కేరింగ్ జిటిజెన్స్ కలెక్టివ్ జిల్లా కో-అర్డినేటర్ అందె ప్రవీణ్, మాల మహానాడు నాయకులు మానేరు నాగ రాజు, సంతోష్, సాయికుమార్, పర్శ రాములు, అనిల్, దేశపతి తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో :** బాబా సాహెబ్ అంబేద్కర్ వర్దంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్ర హానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, మాజీ ఎంపిటిసి సభ్యులు మహ్మద్ హసన్, మున్సిపల్ కౌన్సి లర్ వల్లపు రాజు, దళిత సంఘం నాయకులు వెన్న రాజు, పోతుగంటి బాలయ్య, బూరుగు కిష్టస్వామి, బికె నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, పచ్చిమట్ల రాధక్క, గడిపె రమా దేవి, బోయిని కమలమ్మ, నాయిని రజిత, సంఘకుమార్ పాల్గొన్నారు.

**నెరవేరని అంబేద్కర్ ఆశయాలు : సిపిఐ**

పేదలు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి రాజ్యాం గం రచించినా పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆశయాలు నెర వేరలేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 67వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారు అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో అంబేద్కర్ చిప్రటానికి పూల మాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగామ రాజ్‌కుమార్, నాయకులు పొదిల కుమార స్వామి, అయిలేని మల్లారెడ్డి, ఎండి అక్బర్, మ్యాకల సంపత్, పెట్టుగడి గణేష్, దండుగుల ఎల్లయ్య పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో :** మండల కేంద్రంలో బుధవారం డా బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమాన్ని సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ యాలు నెరవేరాలంటే సబ్బండ వర్గాలు అధికారం చేప ట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మల్లారెడ్డి, బాలరాజు, గిరిజన సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్, త్రిమూర్తి, రవి, మునిరాజ్, గణేష్, సారయ్య, కొమురయ్య, రాజు, కృష్ణ పాల్లొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



నర్సాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 6.ప్రభాతవార్థ:**
నర్సాపూర్ హైద్రాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలోని పందివాగు వద్ద నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయంను బుదవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సందర్శించి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నర్సాపూర్ రాయరావు చెరువు, అడవీ గుట్టల మధ్యన అయ్యప్ప దేవాలయం నిర్మాణంతో ఈ ప్రాంతం ఎంతో విశిష్టత కలిగిన ఉన్న ప్రాంతమన్నారు. దీంతో నర్సాపూర్ పట్టణానికి శోబాయమానంగా ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంటుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిదంగాఅయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ గురుస్వామిని ఆలయ నిర్మాణ పనులగురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోనర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, కౌన్సిలర్ లు పంబళ్ల లలితబిక్షపతి, రాంచందర్, లక్ష్మి నాగేశ్. బాల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, నాయకులు సత్యం గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జ్ఞానేశ్వర్‌గుప్త, శ్రవణ్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ పాటుపడాలి



ఖానాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పుర ప్రముఖులు రామేశ్వరం నర్సిహ్మా, అమరేందర్‌రెడ్డిలు

నార్సింగి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అం బేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా పేర్కొన్నారు. బుధవారం అంబద్కేర్ వర్ధంతిని పురస్క రించుకొని కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, నార్సింగి సహకార సంఘం చైర్మన్ టి.కృష్ణలతో కలిసి నర్సిహ్మా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ స్వాతంత్ర్యం సంపాదించుకున్న తరువాత రాజ్యాంగాన్ని నిర్మించేందుకు అంబేద్కర్ ప్రపంచ దేశాలన్ని తిరిగి ముఖ్యమైన అంశాలను సేకరించారని వివరించారు. దళిత జాతిలో పుట్టి అడుగడుగునా అవమానాలు ఎదుర్కొని మొక్కవోని దీక్షతో, పట్టు దలతో ఉన్నత చదువులు చదువుకొని భారతావని అంతా ఆచరించే రాజా ్యంగంను రచించారని తెలిపారు. అంటరాని తనంను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటాలు, ఉద్యమాలు అమోఘమన్నారు. ఓవైపు తెల్లదొరలు, మరోవైపు అంటరాని తనం పేరుతో స్వదేశం వారు చీదరించుకున్నా పట్టువదులని విక్రమార్కుడిలా చదువుకొని అంబేద్కర్ ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అనితర సాధ్యమని పేర్కొన్నారు. నేటి యువత అంతా అంబేద్కర్ ఆశయ సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

### అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బండి రమేష్



కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం కూకట్‌పల్లి నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి బండి రమేష్ పాల్గొని అంబేద్కర్‌కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా నలిచిపోయారని పేర్కొన్నారు. ప్రధానంగా కెపిహెచ్‌బి కాలనీ 4వ ఫేస్, మూసాపేట్ వై జంక్షన్, ఫతేనగర్, బోయిన్‌పల్లి, మూసాపేట్‌లోని పలు కాలనీలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, మహిళా నాయకురాలు పుష్పారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాకు అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, మాజీ కౌన్సిలర్ కె.రమేష్, రఘు, నయీమ్, రాజేష్, ప్రవీణ్, కృష్ణరాజ్‌పుత్, యాదగిరి, మల్లికార్జున యాదవ్, అప్పారావు, సంతోష్, శ్రీను, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియంత పాలనను స్వస్తి చెప్పారు : యాదగిరి



అడ్డగుట్టలో టీ.యు.ఎస్.సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.యాదగిరి

అడ్డగుట్ట, డిసెంబర్ 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో పదేండ్ల నియంతను అహంకార పాలకుడిని ఓడించడంతో తెలంగాణ ఉద్యమ కారులకు ఊపిరి పీల్చుకున్నట్లైందని అడ్డగుట్ట వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు ఎస్.యాదగిరి తెలపారు. బుధవారం అడ్డగుట్టలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ నియంత పాలనను అంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కారలు పనిచేశారన్నారు. దృష్ట పాలనను కూల్చడానికి నిరంతరం పోరాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉద్యమ కారులను ప్రోత్సహించాడన్నారు. ఈ కార్యక్రమంలో టీయుఎస్ ప్రతినిధులు ప్రఫుల్ రామ్‌రెడ్డి, కె.సి.ఎస్. ప్రసాద్, పద్మజా, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటారని ఆశిస్తున్నాం

### బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్

హైదరాబాద్,డిసెంబరు 6,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటారని ఆశిస్తున్నామని నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఆయనకు యావత్ ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర బిసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్ బుధవారం ఒప్రకటనలో తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం తెలంగాణ బిసి ఉద్యోగులకు ఒక శుభసూచికంగా భావిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు పడిన బాధలు వర్ణనాతీతమని అలాంటి నిరంకుశ ప్రభుత్వం వెళ్ళి ప్రజాస్వామ్య ప్రభుత్వం రావడం సంతోషంగా ఉందన్నారు. ఈప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు బకాయి పడ్డ డిఏలను పిఆర్సీలను కొత్త ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి క్రిమిలేయర్ పరిమితిని పెంచాలని కోరారు. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిసి మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి.రమా, ఉపాధ్యక్షులు సాయికిరణ్‌గౌడ్, వంశీధర్, చక్రధర్, శామీమ్, రామరాజు వర్మ తదితరులు ఉన్నారు.

### బాధితులకు సత్వర న్యాయం అందిస్తాం..

# నిందితులను అరెస్టు చేయిస్తాం



సమావేశంలో పాల్గొన్న బాధితులు, జ్యూరీ సభ్యులు

సైఫాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్ జరిగిన లీగల్ క్లినిక్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి దళిత, ఆదివాసీ మహిళలు పాల్గొని అత్యాచారాలు, హత్యలు, సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులు, దోపిడీలు, దాడులను రోదిస్తూ వివరించారు. వీరి బాధలను వినడానికి జ్యూరీ సభ్యులుగా పిసిఆర్ సెల్ ఎస్‌పి లావణ్య, డిఓపి ప్రతినిధిగా పిపి శ్రీవాణి, మహిళా కమీషన్ సభ్యులు సెక్రటరీ సుభద్ర, సభ్యురాలు కవిత, సాంఘీక సంక్షేమ శాఖ నుంచి సుబ్బలక్ష్మి, ప్రొఫెసర్ పద్మజాషా, ఖలీద్ పర్వీనా, ప్రొఫెసర్ శోభతదితరులు పాల్గొనగా ఈ సమావేశానికి దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిందితులను అరెస్టు చేసేలా చూస్తామన్నారు. గడ్డం ఝాన్సీ మాట్లాడుతూ నవంబరు 25వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు మహిళలపైన, బాలికలపైన హింసను రూపు మాపడం కోసం ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## అరుంధతినగర్‌లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చిక్కడపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లో డివిజన్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో భారతరత్న బిఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహ హాజరై అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత ముఠానరేశ్, పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, హెచ్.హనుమంతు, ఎంబి.కృష్ణ, ఇ.విఠల్, ఎం.భాస్కర్, గణేష్, నరేశ్, సురేశ్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు వజ్రాల సరస్వతి, సుజాత, పుష్ప పాల్గొన్నారు.

**భారత రాజ్యాంగ నిర్మాతఅంబేద్కర్..** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాల వీధిలో జరిగిన కార్యక్రమంలో వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు.



శంభీపూర్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పోరేటర్లు

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన కార్పోరేటర్లు

దుండిగల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, ఆవుల పావని జగన్ యాదవ్, బొర్రా దేవి చందు ముదిరాజ్, సుజాత శ్రీనివాస్, విజయలక్ష్మీ సుబ్బా రావు, కో ఆప్షన్ చంద్రగిరి జ్యోతి సతీష్‌లు శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీగా ఉన్న కుత్బుల్లాపూర్, మల్కాజగిరి నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనది : మాజీ కార్పోరేటర్ సురేష్‌రెడ్డి




అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, డిసెంబర్ 6, ప్రభాతవార్త : అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనందరిపై ఉందని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గృహకల్ప, 60 గజాలలో అంబేద్కర్ విగ్రహానికి 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, ఎస్సీ ఎస్టీ సెల్ పెద్దలు, రాజీవ్ గృహకల్ప వాసులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో కాంగ్రెస్ మరింత పుంజుకుంటుంది: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల కోసం భవిష్యత్తులోకాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని పి.విజయారెడ్డి పేర్కొంటున్నారు. సమీక్షా సమావేశంలో ఆమె కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు సూచించారు. గెలుపు, ఓటములు రాజకీయంలో సహజమేనని, నియోజకవర్గంలో పోయినా, కాంగ్రెస్ అధికారంలోకి రావడం వంటివి చూడాలని విజయారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన గ్యారంటీలను ప్రజలకు అందేవిధంగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆమె హితవు బోధించారు. కాంగ్రెస్ ప్రజల కోసం సమాలోచించి నిర్ణయం తీసుకుంటుందని ఏదైనా హామీలు వంటివి ఇస్తే ఇచ్చి చూపిస్తుందని, అదేవిధంగా సుస్థిరపాలన అందిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఆచితూచి ముందుచూపుతో ముందడుగు వేస్తుందని విజయారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బస్తీల, కాలనీల పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



టీడీపీ నగర కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ముషీరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త: టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వంటి ఎందరో రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా లోయం ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ నగర కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు, సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అనుగుణంగానే టీడీపీ స్థాపించబడిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సేవలు అందించిన అంబేద్కర్‌ను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, జి.యాదగిరిగౌడ్, భవాని శ్రీనివాస్, యాదగిరి, ఎస్.ప్రకాష్, బి.రాజు, భానుప్రకాష్, కిరణ్, భిక్షపతి పాల్గొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్-2023

చిక్కడపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త: గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్-2023 కార్యక్రమాన్ని ముషీరాబాద్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు డాక్టర్ గిడియోన్ బాబు వివరించారు. 22న సాయంత్రం రామ్‌నగర్‌లోని ఆర్టీసి కాలనీలో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా బైబిల్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ పి.సంజీవరావు పాల్గొని ప్రసంగిస్తారని, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐసియుటి అధ్యక్షుడు(టిసిసి) బిషప్ విల్సన్ సింగం, బిషప్ ములకల భాస్కర్, రెవరెండ్ సామ్ అబ్రహాం(పిపిసి), జాయ్ చెరియన్(యుపిఎఫ్), రెవరెండ్ బిపి.డానియెల్ ప్రకాశ్(ఎంబిబిసి), రెవరెండ్ కొమ్ము సాగర్(ఎస్ఎస్‌టిఐ), సిఇఒ ఐసీఎం డాక్టర్ ఎస్.అబ్రహాం, రక్షణ టీవీ సిఎండి జక్కుల బెన్హర్, ఎన్జీఓస్ నెట్‌వర్క్ చైర్మన్ ఎం.ఎడ్వర్డ్ సామ్యూల్, ఎస్‌టటి.ప్రకాశ్(ఎంబిబిసి, చైర్మన్) తదితరులు పాల్గొంటారన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే లాస్య





అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్, చొల్లేటి రమేశ్ తదితరులు, తుకారాంగేట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 6 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక ్కరు పయనించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పికెట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు నివేధిత, పనస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**లాస్యకు అభినందనలు తెలిపిన నోముల ప్రకాశ్..** కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా బారీ మెజార్టీతో విజయం సాధించిన లాస్యకు మారేడ్‌పల్లి న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్, క్లబ్ మెంబర్, సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్త చొల్లేటి రమేశ్‌లు లాస్యకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

**అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : లింగాని**

**అడ్డగుట్ట..** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌రు ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కారో ్పరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం తుకారాంగేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల రాజు, వసంత, దేవయ్య, శ్రీనివాస్ గౌడ్, అయోధ్య, శ్రీరాములు, రామా దేవి తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఇటుక శ్రీ కిషన్ మాదిగ**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం బోయిన్‌పల్లి మార్కెట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పిఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి రాజు, జ్ఞానేశ్వర్ గౌడ్, వెంకట్ యాదవ్,బాబేందర్ పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాలు మరువలేనివి : శంకర్ రావ్**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లతోనే బలహీనవర్గాలు విద్యా,ఉద్యోగ రంగాల్లో అభివృద్ధిచెందారని దక్షిణ మధ ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్‌తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ సెంట్రల్‌లో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి రవిందర్, నాయకులు స్వామి, యుగంధర్, నర ్సింహ్మారెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంతటి అఖండ విజయాన్ని అందించిన మీ రుణం జన్మలో తీర్చుకోలేనిది

### ఎమ్మెల్యే వివేకానంద



సమావేశంలో మాట్లాడుతున్న వివేకానందను

జీడిమెట్ల, డిసెంబర్ 6, ప్రభాతవార్త : తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే కెపి వివేకానందను గెలిపించినందుకు 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శ్ నగర్ ఆడిటోరియం నందు బుధవారం కార్పోరేటర్ బి.విజయ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సమావేశానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పట్టుదల, కార్యాచరణతో నాకు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో అఖండ విజయాన్ని అందించిన మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదన్నారు. గత రెండు పర్యాయాలు సీఎం కెసిఆర్ ఆశీర్వాదాలు, కెటిఆర్ సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామనాని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ గెలుపుతో మనపై మరింత అంకిత భావంతో పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.సుధాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయరాం, సుబ్బారెడ్డి, ఎండిగౌస్, సిరాజ్, ఖాజామియా, లక్ష్మీనాథ్, లక్ష్మన్‌గౌడ్, ఖాదర్, ఓంకార్‌రెడ్డి, ఆర్షద్, ఎం.శ్రీనివాస్, కార్తిక్‌గౌడ్, సతీష్, రాజేష్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదిన మహాపడి పూజా



గోషామహల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈయేడు కూడా భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదిన నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 18పడులతో అయ్యప్పస్వామి సామూహిక మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి, ప్రధాన కార్యదర్శి విజయ్ బాస్కర్, కోశాధికారి మాడిశెట్టి రాకేష్‌లు తెలిపారు. ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప స్వామి కార్యాలయంలో మహాపడి పూజ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమలై అయ ్యప్పస్వామి దేవాలయంలో పూర్వ మేల్ శాంతి పూజారి బ్రహ్మశ్రీ విష్ణునంబూద్రి హాజరై శబరిమలై తరహాలో అయ్యప్పమహాపడి పూజను నిర్వహించన్నుట్లు తెలిపారు. ఈకార్యక్రమంల బాస్ ప్రతినిధులు విజేందర్‌రెడ్డి, కళ్యాణ్, మధు, వై.అశోక్, నరేష్,కట్ట హరికృష్ణ, జగదీష్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన భజరంగ్‌సేనా



అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 6ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో కృష్ణపక్షం నవమిని పురస్కరించుకుని,తెలంగాణలో జరిగిన స్వారత్రిక ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులుగా గెలిచిన రాజాసింగ్ విజయోత్సవం సందర్భంగా గౌలిగూడ రామమందిరం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,సిటి అధ్యక్షులు మనోజ్,వై.శ్రీనివాస్‌రావు,కరన్‌వోరా, సునీల్‌అగర్వాల్, నందకిషోర్ అగర్వాల్,అజయ్‌నాయుడు,రాఘవకుమార్,నరేష్ పాల్గొన్నారు.



నార్సింగి మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తున్న చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

## టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళ్లు

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 6ప్రభాతవార్త: అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని టిఎన్‌జిఓ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం .ముజీబ్ హుస్సేన్ పూలమాలవేసి నివాళ్లు ఆర్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఎం ముజీబ్‌హుసే ్సన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,బిసి వర్గాల అభ్యున్నతికే ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన మహానీయుడన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్‌కుమార్,కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సభ్యులు ఖాలీద్ అహ్మద్,బి.శంకర్,ముఖీంఖురేషీ,శ్రీధర్ నాయుడు, మహ్మద్ వహిద్,ముస్తాఫా షరీప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ టిఎస్ఎస్‌పిడిసిఎల్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య

హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త: విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (విఏవోఏటి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలో టిఎస్ఎస్‌పిడిసిఎల్ కంపెనీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈమేరకు బుధవారం మింట్‌కాంపౌండ్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా డి.వీరస్వామి, కార్యదర్శిగా కొరడాల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ -కె.కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ -వి.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ -బి.శ్రీనివాసులు, కె.హరీష్‌కుమార్, జనరల్ సెక్రటరీ -కె.వెంకట్, అడిషనల్ జనరల్ సెక్రటరీ - ఎ.నాగరాజు, జాయింట్ సెక్రటరీ -ఎం.జానయ్య, రాజు, ఫైనాన్స్ సెక్రటరీ -రాజేష్, ఉమెన్ సెక్రటరీ -ఎన్.తేజశ్విని, ఆర్గనైజింగ్ సెక్రటరీలు-ఎన్.శంకర్, ఎం.సత్తయ్య, ఎస్.జగదీశ్, ఎస్.రవికుమార్, మనిరామ్, అడ్మినిస్టేటివ్ సెక్రటరీగా టికె అనిల్‌కుమార్‌లు ఎన్నుకున్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్

చిక్కడపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నేత తుడుం రాజేందర్, ఉదయ్‌ఫౌండేషన్ చైర్మన్ మహిళా నాయకురాలు తుడుం లక్ష్మి రాజేందర్ అన్నారు. బుధవారం భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూలస్తంభాలుగా రాజ్యాంగాన్ని రూపొందించి, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కుల, మతభేదం లేకుండా విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి ఇండియ రాష్ట్ర అధ్యక్షుడు దైనంపల్లి మల్లికార్జున్, నాయకులు హనుమానాయక్, సైదులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



బాలుర పాఠశాలలో మధ్యాహ్నం భోజనం రుచిచూస్తున్న న్యాయమూర్తి

## పాఠశాలను తనిఖీ చేసిన న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్‌రావు సూచనలమేరకు సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి జె.హనుమంతరావు తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసరాలను, వంటగది, మధ్యాహ్న భోజనం వంటకాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. చట్టాలపై విద్యార్థులు అవగాహన పొంది ఉండాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా లేకపోవడంతో కొంత అసహనానికి గురయ్యారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాన్ని ఉపాధ్యాయులు, సిబ్బంది గుర్తించి పరిసరాలను ఇక నుంచి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక



కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**సదాశివపేట, డిసెంబరు 6, ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) 2023 అండర్ 14, 17లో బాలికలు, బాలురను కరాటే టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. ఈ నెల 4వ తేదీన నుంచి 6వ తేదీ వరకు నల్గొండలో ఎంపికలు జరిగాయి. అండర్ 14లో పట్టణంలోని విగాన్ మోడల్ హైస్కూలుకు చెందిన విగాన్, బి రచితలు ఎంపికయ్యారని మాస్టర్ ఆఫ్ కె శంకర్ గౌడ్ తెలిపారు. బి రుషికేశ్, పి చరణ్‌లు, అండర్ 14 బాలికల విభాగంలో ఎ హారి చందన ఎంపికైనట్లు పేర్కొన్నారు.

## తహసీల్దార్‌గా భానుకిరణ్ బాధ్యతల స్వీకరణ

**న్యాల్‌కల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తహసీల్దార్‌గా జె.భానుకిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ నుంచి బదిలీపై న్యాల్‌కల్‌కు ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో బుధవారం న్యాల్‌కల్ రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## మనూర్‌లో ఉత్సవాలకు ముస్తాబైన దర్గా




ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

**మనూర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఈ నెల 7వ తేదీనుంచి హజరత్ సయ్యద్ షాదుల్లా హుసేనీ దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దర్గాను ముస్తాబు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. 7వ తేదీన ఉదయం గంధాల ఊరేగింపు, 8న జాతర, ఖవాలి, 9న దీపారాధనతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాలు తిలకించేందుకు గ్రామస్తులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేశామన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి



వనదుర్గామాతను దర్శించుకుంటున్న న్యాయమూర్తి లక్ష్మి శారద

**పాపన్నపేట, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఏడుపాలయ వనదుర్గా భవాని మాతను బుధవారం మెదక్ ప్రిన్సిపాల్ అండ్ సెక్షన్ న్యాయమూర్తి లక్ష్మిశారద దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తిని అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు పార్థివ్‌శర్మ, రాజేష్‌శర్మ, రాజశేఖర్‌శర్మ వేదమంత్రాలు వల్లిస్తుండగా న్యాయమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు న్యాయమూర్తికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డిలు న్యాయమూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లక్ష్మినారాయణ, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన

**కంది, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో బుధవారం పంచాయతీ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫాం సాగుపై అధికారులు అవగాహన కల్పించారు. ఆయిల్ ఫాం సాగుకు రైతులకు రాయితీ అందుకుంటారన్నారరు. పంటసాగుపై మండల ఉద్యానవన అధికారి శైలజ కూలంకుశంగా వివరించారు. అయిల్ ఫాం సాగుకై ప్రభుత్వం మొక్కలు, డ్రిప్‌లను రాయితీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు మొక్కకు 20 రూపాయలు కట్టవలసి ఉంటుందని, డ్రిప్ ఓసి, బిసిలకు 90 శాతం రాయితీపై అందిస్తామని, ఎస్‌సిలకు వంద శాతం రాయితీ ఉంటుందన్నారు. ఆయిల్ ఫాం సాగులో అంతర్‌పంటలకు 3 సంవత్సరాలవరకు ఎకరాకు రూ.4200 ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలని వివరించారు. పంట సాగుపై ఆసక్తి ఉన్న రైతులు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్‌ఖాతా, పాస్‌పోర్ట్ ఫోటోలు జతచేసి ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణువర్ధన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి వాణి, ఆదర్శ రైతులు ప్రభుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



జహీరాబాద్‌లో అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



మనూర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



చక్రియాల్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



చిమ్నపూర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నేతలు



బహిరన్‌దిబ్బలో పూలమాల వేస్తున్న భీమ్‌రావు



దామర్‌గిద్దలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నేతలు



న్యాల్‌కల్‌లో అంబేద్కర్‌కు పూలమాలలు వేస్తున్న నేతలు



మాచ్‌నూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో...



జహీరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు...

# బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**జహీరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన డాక్టర్ బాబాసాహెబ్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయా పార్టీలు, దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, మున్సిపల్ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యేతోపాటు టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ఆత్మకమిటీ చైర్మన్ పంటరెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బిఆర్‌ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు యాకూబ్, మోహియోద్దీన్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, బండి మోహన్, మోతిరామ్, అబ్దుల్లా, జాంగిర్, రాములునేత, యూనిస్, నాయకులు మజర్, ప్రభు పాటిల్, ఇజ్రాయిల్ బాబి, కల్లెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు ఘనంగా జరుపుకున్నారు. న్యాల్‌కల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అంబేద్కర్ అందించిన సేవలను ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వివరించారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ సొసైటీ అధ్యక్షులు సిద్దిలింగయ్య స్వామి, కాంగ్రెస్ నాయకులు బొల్లి శ్రీనివాస్, జి మల్లేష్, జి శ్రీనివాస్, సురేష్, విజయ్, బహబూబ్ పటేల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మనూర్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మనూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని చౌరస్తాలో దిమ్మె వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పొట్టి ప్రవీణ్‌కుమార్, జ్యోతిలింగం, మల్లేషం, రాజు, శ్రీనివాస్, ఉమాకాంత్, రాహుల్, అర్జున్, అనోక్, రమేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చిమ్నపూర్‌లో...**

**కంది, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం మండలంలోని చిమ్నపూర్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రుద్ర శామ్‌ప్రకాశ్ పాల్గొన్నారు.

**చక్రియాల్‌లో...**

**చౌటకూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని చక్రియాల్ గ్రామంలో బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పరి దేవదాస్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, మాజీ సర్పంచ్ అందోల్ క్రిష్ణ, గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్, అంబేద్కర్ సంఘం బాధ్యులు కె.లింగయ్య, జె.ప్రభాకర్, బి.ఆనందం, దస్తగిరి, వి.అంజయ్య, టి.లక్ష్మణ్, సిహెచ్.పెంటయ్య, యు.బాల్‌రాజ్, ఎం.నర్సింహులు,యెవాను, శంకరయ్య, అమీర్, యం వెంకటేశం సిహెచ్ కిష్టయ్య పాల్గొన్నారు.

**అల్లాదుర్గం మండలంంలో...**

**అల్లాదుర్గం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంతోపాటు మండలంలోని బహిరన్ దిబ్బ, ముస్లాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం, భీమ్‌రావు యూత్ మండల అధ్యక్షులు ప్రభులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ అందచేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో భీమ్‌రావు యూత్ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు యాదయ్య, చంద్రయ్య, పాపయ్య, బసవరాజ్, అనిల్, అశోక్, శ్రీకాంత్, రవీందర్, బేతయ్య, చింటూ పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని దామర్‌గిద్ద, మోర్గి, కారాముంగి తదితర గ్రామాల్లో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని దామర్‌గిద్దలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోర్గి గ్రామంలోని మోడల్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిటిసి సభ్యులు పండరినాథ్‌రావు, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, సర్పంచ్ అనిత గుండేరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగం మండలంలో...**

**ఝరాసంగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం ఝరాసంగంతోపాటు మండలంలోని మాచ్‌నూర్ తదితర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు బసవరాజ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో...**

**జహీరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం ప్రపంచ మానవ హక్కుల పీపుల్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు నవోదయ సిద్దు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

**కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో...**

**జహీరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** పట్టణంలోని జాతీయ రహదారిపైగల అంబేద్కర్ విగ్రహానికి బుధవారం అంబేద్కర్ 67వవర్ధంతిని పురష్కరించుకుని కాంగ్రెస్ నాయకలు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నేతలు

## అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్‌కు ఘన నివాళులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 6, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దళిత రత్న డాక్టర్ బి జనార్ధన్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బుధవారం అంబేద్కర్ 67వ జయంతిని పురష్కరించుకుని మాలమహానాడు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో యం విజయరావు, అనంతయ్య, దుర్గయ్య, మాణయ్య, మల్లేశం, దేవయ్య, సునీల్, మొగులయ్య, మధుసూదన్, అశోక్, శ్రీనివాస్, సదానందం, కె రవీందర్, దుర్గ ప్రసాద్, జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్, పూల్ సింగ్ నాయక్, వసంత్ నాయక్, విగ్నేష్ నాయక్, ఆయా కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం

**యాచారం డిసెంబర్6,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మెడిపల్లి నక్కర్థ గ్రామ పేద కుటుంబానికి చెందిన గేరే స్వరూప తండ్రి కి.శే మహేందర్ కుమార్తె మానస వివాహానికి అండగా వైఎస్సార్ మిత్ర మండలి అండగా నిలిచింది.పెళ్లికి 10వేల రూపాయ లు 50కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపత్ కుమార్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు సర్వసభ్య సమావేశం

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 6,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూ డ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు. అలాగే మండలంలోని ప్రజాప్రతినిధులు సమావేశంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

## కొడంగల్‌లో అంబేద్కర్ వర్థంతి

**కొడంగల్,డిసెంబర్ 6ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వర్దంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అంబేద్కర్ వర్దంతి సందర భంగా బుధవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అద్యక్షులు చంద్ర శేఖర్ అద్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో వర్దంతి వేడుకలను జరుపుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఉపాద్య క్షులు జీ.అశోక్, ప్రధాన కార్యదర్శి ఆర్.మధు, డి.కేశవులు, ప్రవీణ్, జగన్, కోస్గీ దస్తప్ప, సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్యలతో పాటు అంబేద్కర్ యువ జన సంఘం సభ్యులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. పెద్దనంది గ్రామంలో లింగం సాయిలు ఆద్వర్యంలో అంబేద్కర్ వర్దంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు,నవంబర్ 6,ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలీటి పరిధిలోని పోచమ్మ బస్తీలో నివసిస్తున్న ఉత్తం ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కాంచన దేవి(50) గత పది సంవత్సరాలుగా బొల్లారంలో నివసిస్తున్నారు. బుధవారం క్యాన్సర్ వ్యాధితో మృతి చెం దారు. మృతురాలుకు కాజల్ 16 సంవత్సరాల కుమార్తె అనాధ అయిం ది. అంత్యక్రియలకు డబ్బులు లేని పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత కేజేఆర్ ఆనంద కృష్ణారెడ్డి రూ.10వేల రుపాయల ఆర్థిక సహయం అందచేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు కేజేఆర్ ఆనంద కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు పేద ప్రజలకు సేవ చేయడంతోనే ఆనందం ఉందన్నారు.

## నవీన్ కుమార్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

### మాజీ జడ్పి వైస్ చైర్మన్‌కు హితవు పలికిన కాంగ్రెస్ నేతలు

**నందిగామ డిసెంబరు6,ప్రభాతవార్త :** గెలిచి మూడురోజులైంది.ఫోను చేసి బెదిరిస్తున్నారు.మీ మోహాలను చూసి గెలిపించ లేదు అని అ వహేళన చేసి మాట్లాడుతున్నవ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లా డాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్ ,జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణలు హెచ్చరించారు. షాద్‌నగర్ పట్టణంలో విలెకర్ల సమావేశంలో మాజీ జడ్పివైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై వారు ఫైర్ అయ్యారు. నందిగామ మండల కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఎర్రోళ్ల జగన్,కొమ్ము కృష్ణలు,విలేకర్ల సమావేశంలో నవీన్‌రెడ్డిపై ఘట్ విమర్శలు చేశారు.ఓడిపోయిన బాధలో ఉన్నావ్ మీరు మాట్లా డిన మాటలు మీ విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు.

## ప్రసాద్‌కుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**బంట్వారం, డిసెంబరు 6 ప్రభాతవార్త;** మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌కు రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ది రాములు డిమాండ్ చేశారు.బుధవారం బంట్వారం మండల కేంద్రంలో అయన మాట్లాడారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పని చేసిన అయనకు ఈ మంత్రి వర్గంలో స్థానం కల్పించడం సాముచితం అన్నారు. పశ్చిమ రంగారెడ్డి జిల్లాలో పేరు పొందిన సీనియర్ నాయకుడు అని ఈ ప్రాంతం వారు మంత్రి పదవీ ఇవ్వాలని కోరుతున్నారని అయన చెప్పుకోచ్చారు. ఈ సారి సైతం గడ్డం ప్రసాద్‌కుమార్ మంత్రి పదవీ ఇవ్వడంతో వికారాబాద్ జిల్లాకు న్యాయం జరుగుతుందన్నారు.

## చిన్నారుల భవితవ్యానికి బంగారు బాటలు

### -సిఎస్ఆర్ అసోసియేట్ విజయలక్ష్మి

**నందిగామ డిసెంబరు6,ప్రభాతవార్త :** భావితరాలకు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా,చిన్నారులను తీర్చిదిద్ది వారి భవితవ్యానికి బంగారు బాటలు వేసేందుకు భగీరథ బాలల వికాస కేంద్రం ద్వారా సేవలం దిస్తుందని హెబిఎల్ సిఎస్ఆర్ అసోసియెట్ విజయలక్ష్మి స్పష్టం చేశారు.బుధవారం నందిగామ మండల కేంద్రంలో హైస్కూల్‌లో బాలల వికాస కేంద్రం ఆద్వర్యంలో చిన్నారులకు ఆటలపోటీలు, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో నందిగామ గ్రామంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల నుండి చిన్నారులు వచ్చి మహనీయుల వేశాధారణతో అలరించారు.ఈ కార్యక్రమంలో నిట్ హెడ్ మురళీ గణపతి,డిజిఎం శ్రీకాంత్,సిపిడిఓ నాగమణి,హెచ్‌బిఎల్ పర్సనల్ డిపార్ట్‌మెంటన మేనేజర్ దేబాజిద్ రాయి, కార్తికేయన్, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, లక్ష్మి అంగన్‌వాడీ ఉపాధ్యాయులు వరలక్ష్మి,సుజాత, బాలమణి,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

## సైబర్ నేరాలపై జాగ్రత్తలు అవసరం

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని సబైర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్‌పి ఎ.రఘు పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని తారా కళాశాల (ఎ)లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కొత్త కొత్త పద్దతుల ద్వార మన ఫోన్లకు, ల్యాప్‌ట్యాప్‌లకు మెసేజ్‌లు పెట్టడం, లింక్‌లు పెట్టడం వంటివి సైబర్ నేరాగాళ్లు మనలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని గుర్తుచేశారు. గుర్తు తెలియని వారితో ఫోన్‌లో అతిగా మాట్లాడవద్దని, తమ వివరాలను ఎలాంటి పరిస్థితుల్లోనే చెప్పారాదన్నారు. తమ బ్యాంక్, ఎటిఎం, డెబిట్ కార్డుల వివరాలు ఎవరికి చెప్పవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైతే 48 గంటల్లోగా పోలీసులకు సమాచాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్, పోలీసు సిబ్బంది రైటర్ రాజలింగం, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ విశ్వేశర శర్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివదీప్తి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనూర్‌లో కొండముచ్చుల బెడద

**మనూర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండిస్తున్న పంటలను కొండ ముచ్చులు ఓ వైపు, అడవి పందులు మరో వైపు నాశనం చేస్తూ రైతులకు ఇబ్బందులు గుర్తి చేస్తున్నారు. పంటలు సాగు చేస్తున్న పంటల్లోకి వచ్చిన కొండ ముచ్చులను, అడవిపందులను తరిమేసే సాహనం చేయలేక రైతులు కళ్లముందు పంటలు నాశనం అవుతున్నా ఏమి చేయలేని నిస్సాహయత స్థితిలో కొట్టుమిట్లాడుతున్నారు. మూగజీవాలను తరిమే ధైర్యం చేయలేక, దాడిలో ఎక్కడ మూగజీవాలు మృతి చెందితే అధికారులు చర్యలు తీసుకుంటారేమో అన్న భయంతో రైతులు రాత్రిళ్లు కంటిమీద కునుకులేకుండా ఉంటున్నారు. సంబంధిత అధికారులు కొండ ముచ్చులు, అడవిపందుల బెడదనుంచి ఆదుకోవాలని రైతులు వినతిచేస్తున్నారు.



మనూర్‌లో తిరుగుతున్న కొండముచ్చులు